రామాలయంలో ఎంపీ పూజలు

విగ్రహాల ప్రతిష్ఠ పూజలో పాల్గొన్న ఎంపీ ఈటల రాజేందర్

కీసర, అక్టోబర్ 27: చీర్యాల్ గ్రామంలో శ్రీరామాలయ పునర్నిర్మాణంలో భాగంగా విఘ్నేశ్వర,ధ్వజస్తంభం, నవగ్రహాలప్రతిష్ఠాపన కార్యక్రమానికి ఎంపీ ఈటల రాజేందర్ ఆదివారం విచ్చేశారు. ఆలయ కమిటీ సభ్యులు ఆయనకు ఘనంగా స్వాగతం పలికి ఆయనను ఘనంగా శాలువాతో సత్కరించారు. ఈ కార్యక్రమంలో బీజేపీ జిల్లా అధ్యక్షులు విక్రమ్‌రెడ్డి, జిల్లా ప్రధాన కార్యదర్శి జిల్లాల తిరుమలరెడి, డాక్టర్ ఎస్. మల్లారెడ్డి, మాజీ ఎంపీపీ ఏనుగు సుదర్శన్‌రెడ్డి, నాగారం మున్సిపల్ చైర్మన్ చంద్రారెడ్డి, బీజేపీ మండల అధ్యక్షులు మల్లేశ్‌గౌడ్, అశోక్‌యాదవ్, నాగేశ్, శ్రీనివాస్‌రావు, శ్రీనివాస్‌రెడ్డి, శ్రీనివాస్, బాల్‌రాజ్‌యాదవ్,వెంకట్‌రెడ్డి,ఆంజనేయు లు, ఆంజనేయులు, మల్లేశ్, రామకృష్ణ, నవీన్‌రెడ్డి, ప్రభాకర్‌రెడ్డి, మహేశ్ పాల్గొన్నారు.

కీసరలో ఘనంగా బోనాలు

బోడ్రాయికి నీరుపోస్తున్న మహిళలు

కీసర, అక్టోబర్ 27: కీసరలో ఆదివారం ఘనంగా బోనాలు ఘనంగా నిర్వహించారు. బోడ్రాయికి ముందుగా ఇంటి ఆడపడుచులు బిందెలతో నీరుపోసి ప్రత్యేక పూజలు నిర్వహించారు. బంగారుమైసమ్మ, పోచమ్మ, మహంకాళి అమ్మవారికి భారీ ఊరేగింపుగా వెళ్లి బోనాలు సమర్పించి మొక్కులను తీర్చుకున్నారు. అనంతరం సీఐ వెంకటయ్య, ఎస్సై వెంకటేశ్‌లు అమ్మవారిని దర్శించుకున్నారు. వారితో పాటు కీసర మాజీ సర్పంచ్ మాధురి వెంకటేశ్, మాజీ ఎంపీటీసీ నారాయణశర్మ అమ్మవారిని దర్శించుకున్నారు. వారికి ఆలయ చైర్మన్ యాదగిరి వారికి శాలువాలతో ఘనంగా సత్కరించారు.

కీసరగుట్టలో శ్రమదానం

కీసరగుట్టలో శ్రీ ప్రణవ పీఠాధిపతి ఆధ్వర్యంలో శ్రమదానం

కీసర, అక్టోబర్ 27: కీసరగుట్ట దేవస్థానంలో శ్రీ ప్రణవ పీఠాధిపతి పూజ్య గురువులు బ్రహ్మశ్రీ వద్దిపర్తి పద్మాకర్ గారి శిష్య బృందం సురేశ్ ఆధ్వర్యంలో 100మందితో శ్రమదానం ఆదివారం నిర్వహించారు. ఆలయ మండపం, శివలింగ మండపాలు, పరిసరాలు పరిశుభ్రం చేశారు. కార్యక్రమంలో ఆలయ చైర్మన్ నాగలింగంశర్మ, ఆలయ కార్యనిర్వాహణాధికారి సుధాకర్‌రెడ్డిఉన్నారు.

పారిశుధ్య కార్మికురాలి మృతి బాధాకరం

మృతదేహానికి నివాళులర్పిస్తున్న మేయర్ శాంతి, డిప్యూటీ మేయర్ శ్రీనివాస్

జవహర్‌నగర్, అక్టోబర్ 27: పారిశుధ్య కార్మికురాలు మృతి చెందడం బాధాకరమని మేయర్ శాంతి అన్నారు. జవహర్‌నగర్ మున్సిపల్ కార్యాలయంలో పారిశుధ్య కార్మికురాలిగా పనిచేస్తున్న సుగుణమ్మ(56) గుండెపోటుతో చికిత్స పొందుతూ శనివారం రాత్రి మృతి చెందింది. ఈ విషయం తెలుసుకున్న మేయర్ శాంతి, డిప్యూటీ మేయర్ శ్రీనివాస్ సుగుణమ్మ మృతదేహాన్ని సందర్శించి పూలమాలవేసి నివాళులర్పించారు. సుగుణమ్మ కుటుంబ సభ్యులకు మేయర్ శాంతి(రూ.10వేలు), డిప్యూటీ మేయర్ శ్రీనివాస్(రూ.5 వేలు) అందజేశారు. ఈ కార్యక్రమంలో కార్పొరేటర్లు బాబు, గొడుగు వేణు, మున్సిపల్ సిబ్బంది పాల్గొన్నారు.

ఫీజు రీయింబర్స్‌మెంట్, స్కాలర్‌షిప్‌లు విడుదల చేయాలి



ఎమ్మెల్యే సబితా ఇంద్రారెడ్డికి వినతిపత్రం అందజేస్తున్న ఎస్ఎఫ్ఐ నేతలు

ఉప్పల్, అక్టోబర్ 27:రాష్ట్రంలో పెండింగ్‌లో ఉన్న ఫీజు రీయింబర్స్‌మెంట్, స్కాలర్‌షిప్‌లను వెంటనే విడుదల చేయాలని ఎస్ఎఫ్ఐ జిల్లా ప్రధాన కార్యదర్శి రాథోడ్ సంతోష్ డిమాండ్ చేశారు. ఈ మేరకు నాచారంలో మాజీ మంత్రి సబితా ఇంద్రారెడ్డిని ఆదివారం కలిశారు. ఈ సందర్భంగా ఫీజు రీయింబర్స్‌మెంట్, స్కాలర్‌షిప్‌ల విడుదలకు పోరాటం చేయాలని, వచ్చే అసెంబ్లీ సమావేశాలలో ప్రభుత్వాన్ని నిలదీయాలని కోరారు. ఈ మేరకు వినతిపత్రం అందజేశారు. ఈ కార్యక్రమంలో శ్యామ్‌రావు, అరుణ్, మనీష్, మ్యాధీస్, శివ, రాజు పాల్గొన్నారు.

భవన నిర్మాణ కార్మికులకు అండగా ఉంటా

మియాపూర్, అక్టోబర్ 27: మియాపూర్ డివిజన్ పరిధిలోని పనిచేస్తున్న భవన నిర్మాణ కార్మికులకు కార్మిక సంఘం ఆధ్వర్యంలో ప్రభుత్వ గుర్తింపు కార్డులను బల్దియా స్టాండింగ్ కౌన్సిల్ సభ్యులు, కార్పొరేటర్ ఉప్పలపాటి శ్రీకాంత్ ఆదివారం అందించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ భవన నిర్మాణ కార్మికులకు అండగా నిలుస్తానని, ప్రభుత్వం ద్వారా వచ్చే ఫథకాలను వారికి అందించేందుకు కృషి చేస్తానన్నారు. నానాటికీ నిర్మాణ రంగం పుంజుకుంటున్నందున్నందున కార్మికులకు ఉపాధి అవకాశాలు మరింత లభిస్తున్నాయన్నారు. కార్మికుల జీవన విధానాన్ని మెరుగుపరిచేందుకు పీఏసీ ఛైర్మన్ గాంధీ తోడ్పాటుతో కృషి చేస్తానని శ్రీకాంత్ హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో సంఘం జిల్లా అధ్యక్షులు తన్నీరు శ్రీరామ్, వికాస్, మాధవ్, రమేష్, ఆనంద్, సోంబాబు, చిన్న, రాంబాబు పాల్గొన్నారు.

శాంతి స్థాపనలో పోలీసుల సేవలు కీలకం

జవహర్‌నగర్‌లో పోలీస్ అమరవీరుల వారోత్సవాల సందర్భంగా సైకిల్ ర్యాలీలో జవహర్‌నగర్ ఎస్‌హెచ్‌వో సైదయ్య, ఎస్సైలు

ఘట్‌కేసర్‌లో ర్యాలీ నిర్వహిస్తున్న పోలీసులు

జవహర్‌నగర్, అక్టోబర్ 27: సమాజ శాంతి స్థాపనలో పోలీసుల పాత్ర కీలకమని జవహర్‌నగర్ ఎస్‌హెచ్‌వో సైదయ్య అన్నారు. పోలీస్ అమరవీరుల వారోత్సవాలను పురస్కరించుకొని ఎస్‌హెచ్‌వో సైదయ్య ఆధ్వర్యంలో ఆదివారం జవహర్‌నగర్ కార్పొరేషన్‌లోని ఫైరింగ్‌కట్ట నుంచి మున్సిపల్ కార్యాలయం వరకు సైకిల్ ర్యాలీని నిర్వహించారు. అనంతరం పోలీస్ అమరవీరులకు జోహార్లు తెలుపుతూ ఫైరింగ్ కట్ట నుంచి మున్సిపల్ కార్యాలయం వరకు సైకిల్‌ర్యాలీని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో అడ్మిన్ ఎస్సై ఇద్రీస్‌అలీ, ఎస్సైలు రామునాయక్, లక్ష్మయ్య, పోలీసులు పాల్గొన్నారు.

ఘట్‌కేసర్: పోలీసు అమర వీరుల సంస్మరణ వారోత్సవాల్లో భాగంగా ఆదివారం సీఐ పరుశురాం ఆధ్వర్యంలో ఘట్‌కేసర్‌లో పోలీసులు అంబేడ్కర్ చౌరస్తా వరకు ర్యాలీ నిర్వహించారు. అంబేద్కర్ విగ్రహం వద్ద పోలీసు అమర వీరులకు నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో డీఐ శ్రీనివాస్,ఎస్.ఐలు ప్రభాకర్‌రెడ్డి, నర్సింహ,శ్రీకాంత్,శేఖర్,సిబ్బంది, విద్యార్థులు,స్థానికులు పాల్గొన్నారు.

కురుమ సంఘం భవన నిర్మాణానికి భూమిపూజ

రామంతాపూర్,అక్టోబర్ 27: హబ్సిగూడ డివిజన్ వెంకట్‌రెడ్డినగర్‌లో ఆదివారం కురుమ సంఘ భవన నిర్మాణానికి ఉప్పల్ కాంగ్రెస్ ఇన్‌చార్జి మందమూల పరమేశ్వర్ రెడ్డి భూమిపూజ చేశారు. కురుమల అభ్యున్నతికి తాము కృషి చేస్తానన్నారు. ఈ కార్యక్రమంలో కురుమ సంఘం ప్రతినిధులు కొమురయ్య,వెంకటేశ్,నాయకులు తోఫిక్, అరుణ్, కిశోర్, మల్లయ్య, కొమురయ్య, బాలయ్య ,బీరయ్య, నర్సింహ, సత్తయ్య, సిద్ధిరాజు, శ్రీశైలం, కిష్టయ్య, సత్యనారాయణ, రమేశ్, వెంకటేశ్,వెంకట్,తదితరులు పాల్గొన్నారు.



కురుమ సంఘం భవన నిర్మాణం పనులు ప్రారంభిస్తున్న మందమూల పరమేశ్వర్‌రెడ్డి

ఉప్పల్ కురుమ సంఘం అధ్యక్షుడిగా చిందం వెంకటేశ్ కురుమ

ఉప్పల్: ఉప్పల్ కురుమ సంఘం నూతన కార్యవర్గాన్ని ఆదివారం ఎన్నుకున్నారు. ఈ మేరకు సంఘం నూతన అధ్యక్షుడిగా చిందం వెంకటేష్ కురుమ ఎన్నికైనారు. వర్కింగ్ ప్రెసిడెంట్‌గా బర్ల కృష్ణ, సలహాదారులుగారమేశ్, రఘు, ఐలయ్య, ఉపాధ్యక్షులుగా హనుమంతు,బాల మహేష్ చంద్ర, ప్రధాన కార్యదర్శిగా ఎర్ర శ్రీనివాస్, ప్రచార కార్యదర్శిగా కర్రె శ్రీనివాస్, సంయుక్త కార్యదర్శిగా బండారి మంజుల, సహాయ కార్యదర్శులుగా గొరిగె దేవేందర్, నర్రి మహేందర్, కోశాధికారిగాపెంటయ్య, కార్యవర్గ సభ్యులుగా సైదులు, సురేష్, నరసింహ, సాయికుమార్, సత్యనారాయణ, బాలమణి, లత ఎన్నికైనారు. ఎన్నికల అధికారులుగా ఎట్టయ్య,డా.ఎలేందర్ పర్యవేక్షణలో కార్యవర్గం ఎన్నిక నిర్వహించారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర ఉపాధ్యక్షులు రమేష్, గొరిగె మల్లేష్ అడ్వకేట్, కార్యదర్శి రేవు కిష్టయ్య, అసెంబ్లీ అధ్యక్షులు పర్వతాలు, ప్రధాన కార్యదర్శి జన్ని రఘు, తదితరులు పాల్గొన్నారు.

ఉద్యమకారుల హామీలు ఏమయ్యాయి?

సమావేశంలో మాట్లాడుతున్న తెలంగాణ ఉద్యమకారుల ఫోరం జవహర్‌నగర్ అధ్యక్షుడు సుధాకర్‌చారి

జవహర్‌నగర్, అక్టోబర్ 27: ఎన్నికల సమయంలో ఉద్యమకారులకు ఇచ్చిన హామీలు ఏమయ్యాయని, న్యాయపరంగా ఉద్యమకారులకు దక్కాల్సిన ఫలాలను ప్రభుత్వం వెంటనే అమలు చేయాలని ఉద్యమకారుల ఫోరం జవహర్‌నగర్ అధ్యక్షుడు సుధాకర్‌చారి డిమాండ్ చేశారు. తెలంగాణ ఉద్యమకారుల ఫోరం జవహర్‌నగర్ అధ్యక్షుడు సుధాకర్‌చారి ఆధ్వర్యంలో 'ఉద్యమకారుల బంధువుగా సీఎం రేవంత్‌రెడ్డి మారి' సంక్షేమబోర్డును ఏర్పాటు చేయాలని కోరుతూ జవహర్‌నగర్ కార్పొరేషన్‌లో ఆదివారం విలేకరుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా సుధాకర్‌చారి మాట్లాడుతూ ఉద్యమకారులను తెలంగాణ రాష్ట్ర సాధకులుగా గుర్తించి ప్రత్యేక గౌరవమివ్వాలని అన్నారు. సాంస్కృతిక సారథిలో ఉద్యమకారులకు ఉద్యోగాలు కల్పించాలని, ఇందిరమ్మ ఇండ్లలో 10శాతం వాటా ఉద్యమకారులకు కేటాయించాలని విజ్ఞప్తి చేశారు. సీఎం రేవంత్‌రెడ్డి ఉద్యమకారులకు ఇచ్చిన హామీలపై స్పష్టమైన ప్రకటన చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో పరుశురాం, ప్రకాశ్, బాల్‌రాజ్, వెంకటేష్‌గౌడ్, నర్సింహ, భాస్కర్, మహేశ్, కృష్ణయాదవ్, సిద్ధులుయాదవ్, బాల్‌నర్సింహా, సోమయ్యగౌడ్, సిద్ధిరాములు, రమేష్‌చారి, ఎల్లస్వామి తదితరులు పాల్గొన్నారు.

ఉచిత వైద్య శిబిరానికి స్పందన

మందులను పంపిణీ చేస్తున్న కౌన్సిలర్ వెంకట్‌రెడ్డి

ఉప్పల్, అక్టోబర్ 27: డివిజన్ పరిధి శ్రీ చక్రవిద్యానికేతన్ స్కూల్ కాప్రా, మల్కాజిగిరి జనవిజ్ఞాన వేదిక ఆధ్వర్యంలో ఆదివారం ఏర్పాటు చేసిన ఉచిత వైద్య శిబిరాన్ని నాగారం మున్సిపల్ కౌన్సిలర్ వెంకట్‌రెడ్డి ప్రారంభించారు. అనంతరం జనవిజ్ఞాన వేదిక రాష్ట్ర ఉపాధ్యక్షుడు శ్రీనివాస్, వైద్యులు విద్యసాగర్, శ్రీలేఖ, ప్రభురాజు, ప్రతినిధులు పటేల్ నర్సింహులు, నర్సింహ్మారావులు ప్రసగించారు. ఈ సందర్భంగా రోగులకు ఉచితంగా మందులను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో జనవిజ్ఞాన వేదిక ప్రతినిధులు వెంకటరమణ, ఎంఎల్.చౌదరి, శివప్రసాద్, శేషు, సోమయ్యచారి, రవి, రమణారెడ్డి, నాగేశ్వర్‌రావు, కరుణాకర్‌రెడ్డి, శ్రావణ్ తదితరులు పాల్గొన్నారు.

హెచ్‌సీయూ విద్యార్థి సంఘం ఎన్నికల్లో ఎస్ఎఫ్ఐ కూటమి విజయం

కొండాపూర్, అక్టోబర్ 27 : గచ్చిబౌలిలోని హైదరాబాద్ సెంట్రల్ యూనివర్సిటీ విద్యార్థి సంఘం ఎన్నికల్లో ఎస్ఎఫ్ఐ కూటమి విజయం సాధించింది. శనివారం రాత్రి వెలువడిన ఎన్నికల ఫలితాల్లో యూనియన్‌లో కీలకమైన పదవులను ఎస్ఎఫ్ఐ, బీఎస్ఎఫ్, డీఎస్‌యూతో కూడిన ఎస్ఎఫ్ఐ కూటమి ఐదు పదవులను గెలుచుకోగా, ఎన్ఎస్‌యూఐ కూటమి ఒక్క పదవిని దక్కించుకున్నది. శనివారం ఉదయం 10 గంటలకు ఓట్ల లెక్కింపు ప్రారంభమవ్వగా.. అర్ధరాత్రి వరకు కొనసాగింది. అధ్యక్ష పదవికి పోటీలో ఉన్న ఎస్ఎఫ్ఐ కూటమి అభ్యర్థి ఉమేశ్‌కుమార్ అంబేద్కర్, స్వతంత్ర అభ్యర్థి ఆకాశ్‌ల మధ్య తీవ్ర ఉత్కంఠగా సాగింది. చివరకు 18 ఓట్ల మెజార్టీతో ఎస్ఎఫ్ఐ కూటమి అభ్యర్థి ఉమేశ్‌కుమార్ అంబేద్కర్ గెలుపొందాడు. ఉపాధ్యక్షుడిగా ఆకాశ్‌కుమార్, ప్రధాన కార్యదర్శిగా నిహాద్ సులేమాన్, సంయుక్త కార్యదర్శిగా త్రివేణి, కల్చరల్ సెక్రటరీగా కేవీ కృష్ణమూర్తిలు విజయం సాధించారు. ఎన్ఎస్‌యూఐ కూటమి అభ్యర్థి మాంగ్సి స్పోర్ట్స్ సెక్రటరీగా గెలుపొదారు.

గ్రూప్-1 మెయిన్స్ పరీక్షలు ముగింపు

విద్యార్థులను తనిఖీ చేస్తూ కేంద్రంలోని పంపించే ప్రక్రియను పర్యవేక్షిస్తున్న సీఐ సత్యనారాయణ

నేరేడ్‌మెట్, అక్టోబర్ 27: నేరేడ్‌మెట్ భవన్స్ కళాశాల పరీక్ష కేంద్రంలో గ్రూప్-1 పరీక్షలు ప్రశాంతంగా ముగిశాయి.

ఈనెల 21 నుంచి మెయిన్స్ ఎగ్జామ్స్ నిర్వహించిన సంగతి విధితమే.పరీక్షలు ప్రశాంతంగా ముగిసినట్లు కళాశాల సూపర్ డెంట్, నేరేడ్‌మెట్ ఇన్‌స్పెక్టర్ సందీప్‌కుమార్ తెలిపారు.

భవన్స్ కళాశాల వద్ద పోలీసు బందోబస్తు

పరీక్షా కేంద్రాన్ని తనిఖీ చేసిన సీఐ

మేడ్చల్: మేడ్చల్ పోలీస్‌స్టేషన్ పరిధి గౌడవెల్లి గ్రామ పరిధిలో ఉన్న హైదరాబాద్ ఇనిస్టిట్యూట్ టెక్నాలజీ అండ్ మేనేజ్‌మెంట్(హితం) ఏర్పాటు చేసిన గ్రూప్ 1 పరీక్షా కేంద్రాన్ని ఆదివారం సీఐ సత్యనారాయణ తనిఖీ చేశారు. విద్యార్థులు తనిఖీ చేస్తూ పరీక్షా కేంద్రంలోనికి పంపించే ప్రక్రియను పర్యవేక్షించారు. ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా అవసరమైన బందోబస్తు ఏర్పాట్లు చేశారు.

చర్లపల్లి కేంద్ర కారాగారంలో ఉచిత మెగా వైద్య శిబిరం

ఉప్పల్, అక్టోబర్ 27 : చర్లపల్లి కేంద్ర కారాగారంలో వికాస తరంగణి ఆధ్వర్యంలో ఉచిత మెగా వైద్య శిబిరం నిర్వహించి ఖైదీలు, సిబ్బంది కుటుంబ సభ్యులకు వైద్య సేవలు అందించారు. ఆదివారం కేంద్ర కారాగారంలో ఏర్పాటు చేసిన ఉచిత మెగా వైద్య శిబిరాన్ని జైలు సూపరింటెండెంట్ రామచంద్రం ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కేంద్ర కారాగారంలో శిక్ష అనుభవిస్తున్న ఖైదీలు, జైలు సిబ్బంది ఆరోగ్య పరిరక్షణకు ఉచిత వైద్య శిబిరాలను ఏర్పాటు చేసి ఉచితంగా వైద్య పరీక్షలు చేయడంతో పాటు మందులను పంపిణీ చేసేందుకు చర్యలు తీసుకుంటున్నామని ఆయన అన్నారు. ఈ సందర్భంగా సుమారు 950మంది ఖైదీలు, 250మంది సిబ్బంది కుటుంబ సభ్యులకు ఉచితంగా వైద్య పరీక్షలు నిర్వహించి మందులను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో జైలు డిప్యూటీ సూపరింటెండెంట్లు, వైద్యులు, జైలర్లు, డిప్యూటీ జైలర్లు, వార్డెన్‌లతో పాటు వికాస తరంగణి ప్రతినిధులు పాల్గొన్నారు.

చర్లపల్లి కేంద్ర కారాగారంలో ఖైదీలకు వైద్య పరీక్షలు నిర్వహిస్తున్న వైద్యులు

రోడ్డు ప్రమాదంలో ముగ్గురికి గాయాలు

శేరిలింగంపల్లి: బస్సును ఓవర్‌టేక్ చేయబోయి ముందు వెళ్తున్న ఆటోను ఢీకొట్టింది. దీంతో ముగ్గురు వ్యక్తులకు స్వల్ప గాయాలు అయ్యాయి. ఈ ఘటన ఆదివారం గచ్చిబౌలి పోలీస్‌స్టేషన్ పరిధిలో చోటుచేసుకుంది. పోలీసులు తెలిపిన ప్రకారం... రాజేంద్రనగర్‌లోని అసద్‌నగర్‌కు చెందిన ఇస్మాయిల్ (40) ఆటో డ్రైవర్‌గా పని చేస్తున్నాడు. ఈనెల 27వ తేదీన తన ఆటోలో ఇద్దరు ప్రయాణికులను తీసుకొని మణికొండ నుండి లింగంపల్లికి బయలుదేరాడు. మార్గమధ్యలో హైదరాబాద్ సెంట్రల్ యూనివర్సిటీ ప్రధాన ద్వారం నుంచి వెళుతున్న ఆటోను రాహుల్, శ్రీకాంత్‌రెడ్డి, సందీప్‌లతోపాటు మరో వ్యక్తి కారులో వేగంగా వస్తు ముందు వెళుతున్న బస్సును ఓవర్‌టేక్ చేసి బస్సు ముందున్న ఆటోను ఢీ కొట్టింది. ఆ తరువాత డివైడర్‌ను ఢీ కొట్టి ఫల్టీ కొట్టింది. ఈ ప్రమాదంలో కారులో ఉన్న ముగ్గురికి స్వల్ప గాయాలు కాగా ఆటో ధ్వంసమైంది. మరో వైపు కారులో మద్యం సీసాలు లభించడంతో మద్యం మత్తులో వాహనం నడిపినట్లు పోలీసులు అనుమానిస్తున్నారు.పోలీసులు కేసు నమోదు చేసి డ్రంక్ అండ్ డ్రైవ్ పరీక్షలు నిర్వహించి దర్యాప్తు చేస్తున్నారు.

ప్రజల కష్టాలు ప్రభుత్వానికి పట్టడం లేదు

- పది నెలల పాలనలో కాంగ్రెస్ విఫలం
- భవిష్యత్‌లో బీఆర్ఎస్ పార్టీదే విజయం
- ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు



కూకట్‌పల్లి క్యాంపు కార్యాలయంలో బీఆర్ఎస్ పార్టీ నేతల సమావేశంలో ఎమ్మెల్యే కృష్ణారావు, కార్పొరేటర్ రవీందర్‌రెడ్డి

కేపీహెచ్‌బీ కాలనీ, అక్టోబర్ 27:మహానగరంలో నివసిస్తున్న ప్రజల కష్టాలు ప్రభుత్వానికి పట్టడం లేదని, పది నెలల కాలంలోనే కాంగ్రెస్ పాలనపై ప్రజలు విసుగెత్తిపోయారని కూకట్‌పల్లి ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు అన్నారు. ఆదివారం ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో బాలానగర్ డివిజన్‌కు చెందిన బీఆర్ఎస్ పార్టీ ముఖ్యనేతలు, కార్యకర్తలతో సమన్వయ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ...మాజీ సీఎం కేసీఆర్, మాజీ మంత్రి కేటీఆర్‌ల నాయకత్వంలో హైదరాబాద్ నగరం విశ్వనగరంగా అభివృద్ధిని సాధించిందని, రాష్ట్రం అన్ని రంగాలలో అభివృద్ధి చెందిందన్నారు. సమాజంలోని పేదలందరికీ సంక్షేమ ఫలాలు అందాయని, అందుకే నేటికి బీఆర్ఎస్ ప్రభుత్వం చేసిన అభివృద్ధిని ప్రజలు మర్చిపోవడంలేదన్నారు. అలవిగాని హామీలతో అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజల కష్టాలను పట్టించుకోవడంలో పూర్తిగా విఫలమైందన్నారు. కాలనీలు, బస్తీల్లో చిన్నచిన్న ప్రజా సమస్యలను పరిష్కరించడం లేదన్నారు. నియోజకవర్గంలోని ఆయా ప్రాంతాల్లో ప్రజా సమస్యలను అధికారుల దృష్టికి తీసుకెళ్లితే... ఆ పనులు చేయడానికి నిధులు లేవని జీహెచ్ఎంసీ, జలమండలి అధికారులు చెప్పడం బాధాకరమన్నారు. గత పదేండ్లలో నియోజకవర్గంలో వేలాది కోట్లతో అభివృద్ధి పనులు చేశామని, నేడు చిన్న పనులు కూడా చేయలేకపోతున్నామని ఆవేదన వ్యక్తం చేశారు. రానున్న ఎన్నికలలో బీఆర్ఎస్ పార్టీని గెలిపించడానికి ప్రజలందరూ సిద్ధంగా ఉన్నట్లు తెలిపారు. బీఆర్ఎస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు ప్రజాసమస్యలను గుర్తించాలని, వాటిని పరిష్కరించేందుకు కృషి చేయాలన్నారు. కాలనీలు, బస్తీల్లో ప్రజా సమస్యలను తన దృష్టికి తీసుకొస్తే... ఆ సమస్యలను పరిష్కరించేందకు కృషి చేస్తానని తెలిపారు. కార్యక్రమంలో కార్పొరేటర్ ఆవుల రవీందర్‌రెడ్డి, డివిజన్ అధ్యక్షుడు శాఖయ్య, ఖాజా, సుధాకర్‌రెడ్డి, బీఆర్ఎస్ పార్టీ నేతలు, కార్యకర్తలు ఉన్నారు.

గుర్తు తెలియని వృద్ధుడు మృతి

మల్కాజిగిరి, అక్టోబర్ 27: గుర్తు తెలియని వృద్ధుడు మృతి చెందిన సంఘటన మల్కాజిగిరి పోలీస్ స్టేషన్ పరిధిలో జరిగింది. ఇన్‌స్పెక్టర్ సత్యనారాయణ కథనం ప్రకారం... మల్కాజిగిరి బస్‌స్టాపు వద్ద గుర్తు తెలియని వృద్ధుడు మృతిచెందాడని స్థానికులు సమచారం ఇచ్చారు. గుర్తు తెలియన వ్యక్తి కొంత కాలంగా భిక్షాటన చేస్తున్నాడని స్థానికులు తెలిపారు. పోలీసులు కేసు నమోదు చేసుకుని మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం గాంధీ మార్చురికి తరలించారు.

శిల్పారామంలో నృత్యప్రదర్శనలు

ఉప్పల్,అక్టోబర్ 27 : ఉప్పల్‌లోని శిల్పారామంలో నృత్యప్రదర్శనలు ఆకట్టుకున్నాయి. వారంతపు సాంస్కృతిక కార్యక్రమాల్లో భాగంగా ఆదివారం కూచిపూడి నృత్యప్రదర్శన చేపట్టారు.కౌతం,జతిస్వరం, అన్నమయ్య సంకీర్తన, భామాకలాపం, పరులున్నమాట, జూవళి,బృందావననిలయేహ్, భో శంభో తదితర అంశాల్లో నృత్యప్రదర్శనలు చేపట్టారు. ఈ కార్యక్రమంలో దీపశిక, పూర్ణిమ, పావని, వేదం గాయత్రీ, మహమూద్, అలీఫ్ లైలా, ప్రమీల, షాలిని, తదితరులు పాల్గొన్నారు.

నేడు మహాన్యాస రుద్రాభిషేకం

కీసర, అక్టోబర్ 27: కీసరగుట్ట శ్రీ భవానీ రామలింగేశ్వరస్వాకి సోమవారం మహాన్యాస పూర్వక రుద్రాభిషేకాన్ని నిర్వహిస్తున్నట్లు ఆలయ చైర్మన్ తటాకం నాగలింగంశర్మ తెలిపారు.

ట్రాక్టర్‌కు డీజిల్ లేక చెత్త సేకరణ నిలిపివేత

మేడ్చల్ రూరల్, అక్టోబర్ 27: మేడ్చల్ మండలంలోని నూతన్‌కల్ గ్రామంలో చెత్త సేకరణ ట్రాక్టర్‌కు డీజిల్ లేక చెత్త సేకరించడం లేదని ఆ గ్రామ నాయకుడు యాదగిరి ముదిరాజ్ ఆరోపించాడు. గత మూడు రోజులుగా ఇంటింటికి చెత్త సేకరణ ట్రాక్టర్ రాకపోవడంతో దుర్గంధంగా మారిందని, ఈ విషయమై గ్రామ పంచాయతీ కార్యదర్శి ఉమాదేవిని ప్రశ్నించగా ట్రాక్టర్ డీజిల్‌కు డబ్బులు లేకనే చెత్త సేకరించడం లేదని తెలిపారని ఆయన చెప్పారు. పంచాయతీలో సుమారు రూ. 1 కోటి వరకు నిధులు ఉన్నా డీజిల్ పోయించలేని పరిస్థితి నెలకొనడమేమిటని, ఈ విషయంలో ఉన్న తాధికారులు పట్టించుకోవాలని కోరాడు.

కాలనీల సమగ్రాభివృద్ధికి చర్యలు చేపడుతాం

ఉప్పల్, అక్టోబర్ 27: డివిజన్ పరిధిలోని కాలనీల సమగ్రాభివృద్ధికి నిధులు కేటాయించి పనులు చేపడుతున్నామని కార్పొరేటర్ బొంతు శ్రీదేవి పేర్కొన్నారు. డివిజన్ పరిధిలోని శుభోదయ కాలనీ, విద్యామారుతీ కాలనీల నూతన కమిటీ ప్రమాణస్వీకారోత్సవానికి ఆమె ఆదివారం హాజరయ్యారు. శుభోదయ కాలనీ, విద్యామారుతీనగర్ కాలనీలో నెలకొన్న సమస్యలను దశలవారీగా పరిష్కరించేందుకు చర్యలు తీసుకుంటామన్నారు. అనంతరం నూతన కమిటీ సభ్యులను కార్పొరేటర్ బొంతు శ్రీదేవి సన్మానించారు. ఈ కార్యక్రమంలో శుభోదయ కాలనీ అధ్యక్షుడు మల్లేశ్, విద్యామారుతీనగర్ కాలనీ అధ్యక్షుడు గురుసాయి,కాలనీవాసులు, పార్టీల నాయకులు తదితరులు పాల్గొన్నారు.

డైనేజీ సమస్యను పరిష్కరించాలి

ప్రభుత్వ సలహాదారు హర్కర వేణుగోపాల్‌కు వినతి పత్రం ఇస్తున్న విజయేందర్‌రెడ్డి.

రామంతాపూర్,అక్టోబర్ 27: రామంతాపూర్ భగాయత్‌లోని బాలకృష్ణానగర్ లో డైనేజీ సమస్యను పరిష్కరించాలని కోరుతూ ఆదివారం కాలనీ వాసి జర్నలిస్ట్ విజయేందర్‌రెడ్డి రాష్ట్ర ప్రభుత్వ సలహాదారు హర్కర వేణుగోపాల్‌నుకలిసి ఆదివారం వినతి పత్రం ఇచ్చారు. ఎన్నో ఏళ్లనుంచి కాలనీలో డైనేజీ వ్యవస్థలేక మురుగు నీరు రోడ్లపైకి పారుతుందన్నారు. ఈ విషయాన్ని సీఎం రేవంత్‌రెడ్డి దృష్టికి తెచ్చి నిధులు మంజూరు చేయిస్తానన్నాని హామీ ఇచ్చినట్లు విజయోందర్‌రెడ్డి తెలిపారు.రోడ్లు, తాగు నీటి సమస్య ఉందన్నారు.

రోడ్డు నిర్మాణ పనుల పరిశీలన

మియాపూర్, అక్టోబర్ 27: వివేకానంద నగర్ డివిజన్ వివేకానందనగర్‌లో రూ.55 లక్షలతో చేపడుతున్న బీటీ రోడ్డు నిర్మాణ పనులను కార్పొరేటర్ మాధవరం రోజాదేవిరంగారావు ఏఈ శ్రావణితో కలిసి పరిశీలించారు. ఈ సందర్భంగా కార్పొరేటర్ మాట్లాడుతూ.. డివిజన్‌లో పలు ప్రాంతాల్లో సీసీ రహదారులను మంజూరు చేయించ